ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ

- కలెక్టర్ సత్యప్రసాద్
- ఘనంగా కాళోజీ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, నాయకులు

జగిత్యాల : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

కోరుట్ల/ధర్మపురి /మెట్‌పలి/కొడిమ్యాల /పెగడపల్లి /జగిత్యాల రూరల్ /రాయికల్/జగిత్యాల, సెప్టెంబర్ 9 : ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కలెక్టర్ బీ సత్యప్రసాద్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ కాళో జీ నారాయణరావు అని కొనియాడారు. తెలుగు భాషపై ప్రజాకవికి ఎనలేని మమకారం ఉండేదని, అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి, అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పీ రాంబాబు, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. జగిత్యాల తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ నారాయణ రావు జయంతి జిల్లా కేంద్రంలో కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ శ్యామ్ సుందర్, ఓదెల గంగాధర్, లక్కారాజు శ్రీలక్ష్మి, లావణ్య, సరళ, కమల పాల్గొన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో కాళోజీ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులు కలిసి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జగిత్యాల రూరల్‌లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి రెడ్డి, అధ్యాపకులు సునీత, శ్రీలత, శిల్ప, మాధవి, సుమేరా, జగన్, మజీద్, స్వరూప, ప్రయాంక పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సోమవారం కాళోజీ నారాయణరావు జయంతి, మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మండలంలోని తిర్మలాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రజాకవి కాళోజీ జయంతి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోస్నాదేవి, అధ్యాపకులు తిరుపతి, జయపాల్ రెడ్డి, ప్రమోద్, జయశీల, అనిల్, నర్సయ్య, సుమన్, బాష్కర్, ప్రవీన్, దీక్షిత, ఉపాధ్యాయులు ఐలయ్య, నాగరాజు, లక్ష్మి, నారాయణ, అదిరెడ్డి తదితరులున్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్, అధ్యాపకులు శ్రీనివాస్, జగపతి, శ్రీనివాస్, మహేశ్వరి, నర్సయ్య, సుదర్శన్, స్వర్ణలత, మంజుల, కిరణ్‌కుమార్, జాకీర్, జమున పాల్గొన్నారు. ధర్మపురి మండలంలోని కమలాపూర్‌లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాళోజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్, ఆసిఫ్ బేగ్, వాసియుద్దీన్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహించారు. కమిషనర్ తిరుపతి, మేనేజర్ శ్రీనివాస్, ఏఈ లక్ష్మి, ఉద్యోగులు నరేందర్, రమేశ్ పాల్గొన్నారు. కథలాపూర్ మండలకేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల, జడ్పీ హైస్కూల్, పోసానిపేట ప్రభు త్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నారాయణ, హెచ్ఎంలు వెంకటేశం, రవికుమార్, శశిధర్ పాల్గొన్నారు.

ధర్మపురిలో

మెట్‌పల్లి : నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

ఇన్‌స్పైర్ అవార్డులకు 289నామినేషన్లు

జగిత్యాల, సెప్టెంబర్ 9: జగిత్యాల జిల్లాలో ఇన్‌స్పైర్ అవార్డులకు 289 నామినేషన్లు వచ్చాయని, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెల చివరి వరకు 96 వచ్చాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు డివిజన్ల వారీగా ప్రధానోపాధ్యాయుల సమావేశం, మండల విద్యాధికారులు, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారన్నారు. జిల్లా విద్యాధికారి ఇన్‌స్పైర్ నామినేషన్లు తప్పనిసరిగా వేయమని ఆదేశించారన్నారు. గత నెలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు మల్లాపూర్, తాట్లవాయి, మల్లన్నపేట్, చల్‌గల్, ధర్మపురి, మల్యాల సమావేశాలకు హాజరై అన్ని పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ అవార్డులపై ఒరియంటేషన్ ఇచ్చామన్నారు. ప్రస్తుతం జిల్లాలో నామినేషన్లు వేగం అందుకున్నాయని, చేయని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి తెలిపారు.

ప్రభుత్వ మహిళా కళాశాలకు అటానమస్ హోదా

జగిత్యాల, సెప్టెంబర్ 9: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదా లభించింది. ఈ మేరకు యూజీసీ గ్రాంట్ కమిషన్ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ గోపిచంద్ మెరుగు కళాశాలకు ఉత్తర్వులు పంపించినట్లు ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ప్రతిపత్తి గల కళాశాలలపై స్టాండింగ్ కమిటీ సిఫార్సు ఆమోదించామని, యూజీసీ నిబంధనల ప్రకారం విద్యా సంవత్సరం 2024-2025 నుంచి 2028-2029వరకు ఈ హోదా ఉంటుందన్నారు.

కొత్త మీటర్లు అందిస్తాం

జగిత్యాల, సెప్టెంబర్ 9: జిల్లా కేంద్ర శివారులోని నూకపెల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీవాసుల కోసం గతంలోనే ట్రాన్స్‌ఫార్మర్లు, 11కేవీ స్తంభాలు ఏర్పాటు చేశామని జిల్లా విద్యుత్‌శాఖ అధికారి సాలియానాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాలనీలోని ఎవరికైనా కొత్త మీటర్లు కావాలనుకుంటే మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతేగాని అక్రమంగా విద్యుత్ వినియోగించవద్దని కోరారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము.
నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పట్టాలివివ్వాలని కలెక్టర్‌కు వినతి

కథలాపూర్, సెప్టెంబర్ 9 : మండలంలో పోడు భూములు సాగుచేసుకుంటున్న తమకు పట్టాలివ్వాలని కోరుతూ ఆయా గ్రామాల గిరిజనులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మరో సారి అధికారులు సర్వేచేసి తమకు పట్టాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండలాధ్యక్షుడు దరావత్ ప్రకాశ్‌నాయక్, నాయకులు మేగ్యానాయక్, రవీందర్, తిరుపతినాయక్, సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

మెట్‌పల్లిలోని కూరగాయల మార్కెట్‌లో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

మారుతీనగర్, సెప్టెంబర్ 9 : మెట్‌పల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉన్నది. రోడ్డు మధ్య ఉండడంతో స్థానికులు భయం భయంగా రాకపోకలు సాగించాల్సి వస్తున్నది. ప్రజలు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

బలరాముడి విగ్రహ ఏర్పాటు అభినందనీయం

- భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రంగారావు
- మల్లాపూర్‌లో రైతువేదిక వద్ద విగ్రహ ఆవిష్కరణ

విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ రంగారావు

మల్లాపూర్, సెప్టెంబర్ 9 : భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు, రైతులు, అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులందరూ సమష్టి సహకారంతో శ్రీ బలరాముడి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ రంగారావు అన్నారు. సోమవారం బలరాముడి జయంతి సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని స్థానిక రైతువేదిక కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బలరాముడు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతులందరూ పార్టీలకు అతీతంగా ఏకం కావాలన్నారు. ఏడీఏ లావణ్య, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పర్యాద అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు దోనూరి రాము, ముదిగొండ శ్రీధర్‌రెడ్డి, పర్యాద అంజిరెడ్డి, విజయభాస్కర్‌రావు, అప్పాల ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రావుల లింగారెడ్డి, నాయకులు ముదిగొండ రామ్‌రెడ్డి, ఇప్ప రాజేందర్, కే భూమారెడ్డి, మండలాధ్యక్షుడు కల్లెం మహిపాల్‌రెడ్డి, అఖిలపక్షం పార్టీ నాయకులు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎలాల జలపతిరెడ్డి, కాటిపల్లి ఆదిరెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, ఆకుతోట రాజేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, రాజన్న, గంగారాజం, రాజన్న, లక్ష్మణ్, శరత్‌గౌడ్, రవీందర్, లక్ష్మారెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

దుబ్బ రాజన్న హుండీ లెక్కింపు

సారంగాపూర్, సెప్టెంబర్ 9: పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అధికారులు హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఆరు నెలలకు గానూ రూ.14.26లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. ఇక్కడ దేవాదాయశాఖ డివిజన్ పరిశీలకుడు రాజమౌళి, ఆలయ ఈవో కాంతారెడ్డి, ట్రస్ట్ పౌండర్ పొరండ్ల శంకరయ్య, సింగిల్‌విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ

రాయికల్, సెప్టెంబర్ 9 : రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రా మంలో అల్లిపూర్ రైతు మిత్ర ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ అనే సహకార సంఘాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా సమష్టిగా సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో మంచి పరిణామమన్నారు. అనంతరం రైతు సమస్యలపై అగ్రికల్చర్ అధికారులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ లీడర్లు గోపి రాజరెడ్డి, అత్తినేని గంగారెడ్డి, మెక్కొండ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మీవెంకటేశ్, అల్లీపూర్, కిష్టంపేట, సింగరావుపేట, రాజనగర్, శ్రీరాంగనగర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల, సెప్టెంబర్ 9 : జిల్లా కేంద్రానికి చెందిన నాయకులు కొత్తకొండ తిరుపతి అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతుండగా, వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అలాగే జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు వకీల్ తల్లి అనారోగ్యంతో మరణించగా, పురాణిపేటకు చెందిన అమీర్‌హుస్సేన్ తమ్ముడు జబి హుస్సేన్ గుండెపోటుతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆర్ఎంవో మహేశ్, కౌన్సిలర్ శ్రీకాంత్, మహేశ్, తదితరులున్నారు.

జేవీవీ జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

జగిత్యాల, సెప్టెంబర్ 9: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో సోమవారం జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా బాజోజి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డారపురాం ప్రసాద్, పాత శ్రీనివాస్, ఆడవాళ రవి, పుప్పాల నాగన్న, బందరు కంటి శ్రీనివాస్, గుంటుక సురేశ్, ప్రవీణ్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా బడే శ్రీనివాస్, కోశాధికారిగా లకుమల్ల సత్తయ్య, కార్యదర్శులుగా దీకొండ రవి గన్నారపు నరసింహమూర్తి, గుగ్గిళ్ల నర్సయ్య, దాసరి జయంత్, అరకాల శ్రీనివాస్, ముద్దసాని కరుణాకర్, గౌరవాధ్యక్షులుగా మార్గం రాజేంద్రప్రసాద్, భాస రాములు, ఆకుల లక్ష్మీ నర్సయ్య ఎన్నికయ్యారని రాష్ట్ర పరిశీలకుడు గడిపల్లి నర్సయ్య తెలిపారు.

వెంకట్రావుపేటలో దంత వైద్య శిబిరం

మేడిపల్లి, సెప్టెంబర్ 9 : భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో సోమవారం జీర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీగణేశ్ దంత వైద్యశాల జగిత్యాల వారి సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఆర్ శ్రీనివాస్ 150 మందిని పరీక్షించి, మందులను పంపిణీ చేశారు. జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ భూమేశ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్, దీపక్, రాజారాం, అజీత్‌రావు, రఘు, అజయ్, గంగాధర్, సయ్యద్, వైద్య సిబ్బంది వంశీ పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

మెట్‌పల్లి, సెప్టెంబర్ 9 : మెట్‌పల్లిపట్టణంలోని మహాజన్ గార్డెన్స్‌లో సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. రేకుర్తి కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు హాజరై కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాకేశ్, కోశాధికారి వేణుగోపాల్, శంకర్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, తుకారాం, శ్రీనివాస్‌రావు, భాస్కర్, మహాజన్ నర్సింలు పాల్గొన్నారు.

కోరుట్లలో వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్

కోరుట్ల, సెప్టెంబర్ 9 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏఆర్ డీఎస్పీ శశిధర్ స్మారకార్థం ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పురుషుల, మహిళల వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనల్‌లో పురుషుల విభాగంలో ఎస్సారార్ కరీంనగర్, కోరుట్ల జట్లు తలపడగా కోరుట్ల జట్టు విజయం సాధించింది. మహిళల విభాగంలో చింతకుంట ఏ, చింతకుంట బీ జట్లు తలపడగా ఏ టీం చింతకుంట విజేతగా నిలిచింది. విజేతలను మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిదులు మహ్మద్ అబ్దుల్ బారీ, గంగాధర్ పాల్గొన్నారు.

ఐక్యవేదిక సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

మేడిపల్లి, సెప్టెంబర్ 9 : మేడిపల్లి మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద చలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగల ఐక్యవేదిక సదస్సు కరపత్రాలను సోమవారం టీఎమ్మెస్ మండలాధ్యక్షుడు బంగారు దీపక్, నాయకులు ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణకు ధన్యవాదాలు తెలుపుతూ నేడు కరీంనగర్‌లో జరిగే ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక సదస్సులో భారీ సంఖ్యలో మాదిగ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 9 : మండలంలోని చౌలమద్దిలో గొర్రెలు, మేకలకు సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పారుడు రోగం (పీపీఆర్) వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారిణి మనీషాపటేల్ టీకాలు వేయగా, ఏడీ డాక్టర్ బక్కయ్య పరిశీలించారు. సిబ్బంది రమ, రమణయ్య పాల్గొన్నారు.

మెట్‌పల్లి ప్రిన్సిపాల్‌కు గురు బ్రహ్మ-24 అవార్డు

మారుతీనగర్, సెప్టెంబర్ 9 : సర్వేపల్లి రాధాకృష్ణన్ 136 జయంతిని పురస్కరించుకొని జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం ఆవార్డుల ప్రదానంలో మెట్‌పల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే వెంకటయ్యకు గురు బ్రహ్మ అవార్డును తీసుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరాజు విశిష్టసేవలకు, సామాజిక సేవాకార్యక్రమాలు చేసిన అధికారులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు, అవార్డులను ఇచ్చినట్లు వివరించారు. అవార్డు తీసుకున్న ప్రిన్సిపాల్‌ను పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

అవార్డుతో పాటు జ్ఞాపికను అందజేస్తున్న జీసీఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు

మండపాల్లో ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

కోరుట్ల: వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మహిళలు

కథలాపూర్/మారుతీనగర్/కొడిమ్యాల/మేడిపల్లి/కోరుట్ల/సారంగాపూర్, సెప్టెంబర్ 9 : సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆయా మంతపాల్లో సోమవారం నిర్వాహకులు, భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అర్పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చే శారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కా ర్యక్రమాల్లో ఆయా గ్రామాల మంతపాల నిర్వాహకులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాలు మూడో రోజు ఘనంగా కొనసాగాయి. మేడిపల్లి మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద గంగపుత్ర మెగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భీమారం మండలం కమ్మరిపేట గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద పటేల్స్ యూత్, మున్నూరుకాపు సం ఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. టీపీసీసీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్ రెడ్డి వినాయకున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయినగర్‌లో ఏర్పాటు చేసి న వినాయక మండపం వద్ద చొప్పదండి మా జీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. నాయకులు వేంకటేశం, రాజేశం, చందు, సల్మాన్, తదితరులున్నారు. మారుతీనగర్ పట్టణంలోని ఆయా కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలపాల్లో వినాయక నవరాత్రోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లింబాద్రి, అధ్యక్షులు రాంబాబు, సందీప్, శ్రీనివాస్, మహిళా సంఘ అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, నవీన్, మనీష, లక్ష్మీనారాయణ, కిరణ్, చందు, శంకర్, లక్ష్మినర్సయ్య, గోపీ,లక్ష్మిపతి, సంతోష్, రొద్ద విజయ్, రమేశ్, అనిల్, చరణ్, వెంకటేశ్, సాయికుమార్, గణేశ్, ఆర్యవైశ్య, గోసంగి యువసేన సభ్యులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలకేంద్రంలోని యంగ్‌స్టార్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండడం వద్ద గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆది దంపతులైన పార్వతి పరమేశ్వరుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అర్చకుడు ప్రమోద్ కల్యాణం జరిపించారు


కథలాపూర్‌లో ..

ఇసుక లారీ పట్టివేత

మెట్‌పల్లి, సెప్టెంబర్ 9 : ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కథలాపూర్ మండలం సిరికొండ, నాగులపేట సమీపంలోని వాగు నుంచి ఇసుకను లారీలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు తరలిస్తుండగా, మెట్‌పల్లి పట్టణ శివారులోని ఆర్టీసీ డిపో వద్ద సోమవారం పట్టుకున్నట్లు తెలిపారు. లారీతో పాటు ఎస్కార్ట్‌గా వెళ్తున్న కారును అదుపులోకి తీసుకున్నారు. రెవెన్యూ అధికారి ఫిర్యాదు మేరకు నిజామాబాద్ జిల్లా పెర్కిట్‌కు చెందిన లారీ యజమాని రమేశ్, లారీ డ్రైవర్ షేక్ అల్లా ఉద్దీన్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

'డబుల్' ఇండ్ల కోసం దరఖాస్తుల గడువు పొడిగింపు

జగిత్యాల, సెప్టెంబర్ 9: నూకపెల్లి డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయంలో లబ్ధిదారులకు పంపిణీ చేయగా మిగిలిన ఇండ్లకు లబ్ధిదారులు ఈ నెల 17లోగా మీ సేవ ద్వారా దరఖాస్తుల స్వీకరణ చేసుకోవాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసలైన లబ్ధిదారులు నష్టపోకుండా ఉండేందుకు గానూ దరఖాస్తు గడువు ఈ నెల 9 నుంచి 17వరకు పొడిగించినట్లు తెలిపారు.

పీఆర్‌సీని ప్రకటించాలి

సారంగాపూర్, సెప్టెంబర్ 9: పెండింగ్ డీఏలు విడుదల చేసి.. పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కూరగాయల చంద్రశేఖర్, రాచమల్ల మహేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆయా పాఠశాలల్లో టీపీటీఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు చేపట్టి.. పాఠశాలల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, మండల బాధ్యులు చీర్నెని రాజిరెడ్డి, కొత్త రాము, సీ వేణు, గుడిసె రమేశ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

గణేశ్ మండపాలను పరిశీలించిన ఎస్పీ

మండపం వద్ద ఎస్పీ అశోక్‌కుమార్

కోరుట్ల, సెప్టెంబర్ 9: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక టీచర్స్ క్లబ్ రోడ్డు, రవీంద్ర రోడ్డు, తదితర చోట్ల నెలకొల్పిన గణేశ్ మండపాల వద్ద ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. ఏలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎస్పీ వెంట సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐలు శ్రీకాంత్, శ్వేత ఉన్నారు.

బాధిత కుటుంబాలను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ పరామర్శ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 9: జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట గ్రామానికి చెందిన ఏనుగుల రాంచంద్రం, పోతుల రాజం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాలను సోమవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేశ్ పరామర్శించారు. అలాగే బోధనపు లచ్చం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు పాల్గొన్నారు.

పీజీ ఎంకాం పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, సెప్టెంబర్ 9 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మం ఎస్ఆర్, బీజీఏన్నార్ డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పీజీ ఎంకాం ఎంట్రన్స్ ఆన్‌లైన్ ఉచిత కోచింగ్ పొందిన విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో మెరుగైన ర్యాంకులు సాధించినట్లు రాష్ట్రస్థాయి పీజీ ఎంట్రెన్స్ కోచింగ్ కన్వీనర్ భూర్ల నరేశ్, కో - కన్వీనర్ సుఖప్రద దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో 350 మంది ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ పొందారని, వీరిలో 20 మంది వి ద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, శాతవాహన విశ్వ విద్యాలయాల్లో సీట్లు కైవసం చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌కు సహకారమందించిన ప్రిన్సిపాల్స్‌కు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏడుగురి బైండోవర్

కొడిమ్యాల, సెప్టెంబర్ 9: కొంతకాలంగా దమ్మయ్యపేట గ్రామంలో పోడు భూములను చదును చేస్తూ.. కలపను అనుమతులు లేకుండా నరికివేస్తున్న బోదాసు ఎల్లయ్య, సంపంగి ఎల్లయ్య, కుంచపు కుంటయ్య, దండుగుల వెంకటి, సూర రాములు, దొంతరవేని నర్సయ్య, సంపంగి రాములును తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు డిప్యూటీ రేంజర్ ముషీర్ తెలిపారు. రేంజర్ మోహినొద్దీన్, బీట్ అధికారి అనందరావు ఉన్నారు.

సారంగాపూర్ ఎంపీడీవోగా గంగాధర్

సారంగాపూర్, సెప్టెంబర్ 9: సారంగాపూర్ మండల ఎంపీడీవోగా సీహెచ్ గంగాధర్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు బీర్‌పూర్ మండల ఏఎంపీడీవో లచ్చాలు ఇన్‌చార్జి ఎంపీడీవోగా వ్యవహరించారు. బదిలీల్లో భాగంగా ధర్మపురి నుంచి వచ్చిన సీహెచ్ గంగాధర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యలయ అధికారులు, సిబ్బంది ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

సామాజిక సామరసత సమ్మేళనం

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 9 : మండలంలోని జోగన్‌పల్లిలోని రాజరాజేశ్వరస్వామి కల్యాణ మండపంలో సామాజిక సామరసత సమ్మేళనం ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక సామరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ హిందు జీవన విధానం, కుటుంబ వ్యవస్థ, భారతీయ కుటుంబ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కోరుట్ల సమరసత అధ్యక్షులు కనికరపు రా జేశం, జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, నాయకులు రాజ నర్సయ్య, తిరుపతిరెడ్డి, గంగాధర్, మహిపాల్‌రెడ్డి, నర్సింలు, జలేందర్‌స్వామి, భూంరెడ్డి, రాజేందర్, రవి, శ్రీధర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'స్వచ్ఛత పక్వాడ్'

పెగడపల్లి, సెప్టెంబర్ 9: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం స్వచ్ఛత పక్వాడ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల వినియోగం చేతులను సబ్బుతో శుభ్రపర్చుకునే విధానం, పరిసరాల శుభ్రతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఎంఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ఆందోళన

ధర్మపురి, సెప్టెంబర్ 9: ఆరెపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని విద్యార్థులు ఆందోళన చేశారు. భోజనంలో పురుగులు, వెంట్రుకలు, నీళ్లు పోసి నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని మండిపడ్డారు. మాకు ఈ భోజనం వద్దని పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిపో యారు. మధ్యాహ్న భోజన కార్మికులు వంట చేస్తే తాము పాఠశాలకు రామని మొండికేశారు.

మధ్యాహ్న భోజనం సరిగా లేదని పాఠశాల నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

GAYATRI BANK गायत्रि बैंक గాయత్రి బ్యాంక్
THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.
(Regd. No. MSCS/CR/1290/2019, RBI License No. UBD: Hyd.AP/26P/24-05-2000) Multi State Co-Operative Bank
7-1-72,73,74, Gayatri Towers, Near Tahasil Chowrasta, Jagtial-505 327 (Dist.) Telangana State.
AUDITED FINANCIAL STATEMENT OF BALANCE SHEET FOR THE YEAR 2023-24. FORM - 'A'
Amount in Rupees

LIABILITIES	SCHEDULE NO	AS ON 31-03-2024	AS ON 31-03-2023	ASSETS	SCHEDULE NO	AS ON 31-03-2024	AS ON 31-03-2023
Paid up share Capital	1	66,12,10,514.00	58,34,39,317.00	Cash Balance	6	53,49,89,574.00	52,85,88,666.00
Reserves & Surplus	2	62,23,79,038.33	53,32,03,156.84	Balances with Banks & Call Money	7	69,15,42,516.90	71,11,48,759.89
Deposits	3	1475,95,26,283.39	1321,65,49,072.41	Investments	8	433,52,65,237.00	363,02,52,056.00
Borrowings	4	0.00	0.00	Loans & Advances	9	1050,80,54,653.70	947,44,31,833.71
Other Liabilities & Provisions	5	61,25,19,164.27	62,82,04,502.18	Fixed Assets	10	31,30,39,086.91	26,34,13,522.21
				Other Assets	11	27,27,43,931.48	35,35,61,210.62
				TOTAL ASSETS		1665,56,34,999.99	1496,13,96,048.43
TOTAL LIABILITIES		1665,56,34,999.99	1496,13,96,048.43	Off-Balance Sheet Items	12	21,04,24,659.93	16,32,97,525.33
				Significant Accounting Policies and Notes Accounts forming part of Financial Statements	18 & 19		

PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR 2023-24. FORM - 'B'
Amount in Rupees

INCOME	SCHEDULE NO	2023-24	2022-23	EXPENDITURE	SCHEDULE NO	2023-24	2022-23
Interest Earned	13	131,95,77,964.59	116,03,87,116.44	Interest expended	15	80,32,97,885.46	69,97,34,849.50
Other Income	14	15,92,08,670.46	14,74,58,155.90	Operating expenses	16	38,42,96,878.10	37,10,83,281.65
TOTAL		147,87,86,635.05	130,78,45,272.34	Provisions and contingencies	17	6,67,48,000.00	4,61,30,000.00
				TOTAL		125,43,42,763.56	111,69,48,131.15
				Profit Before Tax		22,44,43,871.49	19,08,97,141.19
				Provision for taxation/ Tax Liability		7,03,78,738.00	6,65,71,409.00
				Net Profit For The year (After tax)		15,40,65,133.49	12,43,25,732.19
				Add Profit brought forward from previous year			
				Balance of Profit carried forward to Balance Sheet for appropriation		15,40,65,133.49	12,43,25,732.19

Sd/- Chief Executive Officer The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Director The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Director The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Chairman The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- D.Siva Nageswara Rao & Co., Chartered Accountants